
# నేరము-శిక్ష

యెవిశెట్టి-శంకరరావు




ఆ దేశంలో ప్రజా నాయకులు పదవుల కోసం ప్రాణాలియ్యగల ధీరులు. ఆ పదవుల కోసం తమ కున్న ఆత్మాభిమానాన్ని, సిగ్గుని, లజ్జని త్యాగం చెయ్యగల వీరులు.

ఆ దేశంలో వందలాది వూళ్ళున్నాయి. ఆ వందలాది వూళ్ళలో వెంకటాపురం ఒకటి. వెంకటాపురం వూరు చిన్నది కాబట్టి, ఆ వూర్లో చిన్న చిన్న నాయకులు మాత్రమే ఉన్నారు. చిన్న చిన్న నాయకులు కాబట్టి పెద్ద మోతాదులో కాకుండా కొంచెం కొంచెం మాత్రమే ప్రజల నెత్తుర్లు తాగుతుంటారు.

కరణం చిన్న రెడ్డిగారు, మునసబు పెద్ది రెడ్డిగారు, ప్రెసిడెంటు నాయుడుగారు ఆ వూళ్ళోని సగటు మనుష్యుల్ని, వాళ్ళ జీవితాల్ని పాలిస్తూ ఆ వూరిని పంచుకుని శాసిస్తున్నారు.


అదేమిటోగాని ఆ వూర్లో మనుష్యులంతా తమ ప్రాణాలు ఎక్కడో కొండగుహల్లో దాచేసుకున్నట్టు స్తబ్దంగా, నిస్తేజంగా, మరబొమ్మల్లా ఉంటారు.

ఆ బొమ్మలకి అప్పుడప్పుడు 'కీ' ఇచ్చి పరిగెత్తించటం ఆ వూరిని శాసిస్తున్న మనుష్యులకి వినోదం.

• • • •

రాత్రి ఎనిమిదవుతూంది. మధ్యాహ్నంనుంచీ కురుస్తున్న వాన ఉండి ఉండి కురుస్తూనే ఉంది. చల్లని గాలి ఒంట్లో వణుకు పుట్టించేటట్టు వీస్తూంది.

వూరి బయట హరిజనపల్లిలోని ప్రెసిడెంట్




గారి గెస్ట్‌హౌస్‌లో చిన్నరెడ్డి, పెద్దిరెడ్డి, నాయుడు, గవర్నమెంటు డాక్టరు శ్యామసుందరం గుండ్రటి బల్లచుట్టూ కుర్చీల్లో కూర్చున్నారు.

డాక్టరు శ్యామసుందర్రావ్ని ఆ ఊర్లో అందరూ డాక్టరుబాబనే పిలుస్తారు. డాక్టరుబాబుకి డబ్బు తీసుకోకుండా మందులీయటం అస్సలు ఇష్టముండదు. ఆ ఊర్లో డబ్బులిచ్చి వైద్యం చేయించుకునే మనుషులు అతనికి ఎక్కువమంది తారసపడలేదు. మంచిచేత నెందుకని గవర్నమెంటు జీతం పుచ్చుకుంటూ కరణం, మునసబు, ప్రెసిడెంటుగార్లకి పేమిలీ డాక్టరుగా స్థిరపడి పోయాడు. వాళ్ళు ముగ్గురూ ఆయనగార్ని తమలో కలిపేసుకున్నారు.

'మరి మొదలెడదామా' అన్నారు మునసబు. మిగతావాళ్ళు ముగ్గురూ తలూపారు.

కుర్రాళ్ళని పాదాలు ఏడుస్తున్నాయి. పట్నం నుంచి వచ్చి 'మెక్డాల్' మూతలు విరిగి పోతున్నాయి.

గ్లాసుల్లో బీరు బుస్సుమని పొంగుతోంది. ప్లేట్లలో కోడిమాంసపు వేపుడు ముక్కలు మాయమవుతున్నాయి.

డాక్టరుగారు మూడంబరం సిగరెట్లమీద, మిగతావాళ్ళు లంకాకు చుట్టలమీద కోపం పెట్టుకుని వాటిని తగలేస్తున్నారు. మధ్య మధ్య మద్యం గ్లాసులు ఖాళీ అవుతున్నాయి.

బయట వాన జోరు హెచ్చుతున్న చప్పుడు. ఈదురుగాలి గదిలో ప్రవేశించి శరీరాల్ని తాకాలని తహతహలాడిపోతుంది.

కాక్‌టెయిల్ గొంతులోకి దిగుతుంటే వెచ్చగా ఉంది. మెదడులో మందు వాళ్ళ పుట్టిస్తోంది. శరీరాల్లో కోర్కెలు రగుల్తున్నాయి. వేడి. అందరికీ నిట్టూర్పులు.

'ఏం మనిషివయ్యా నువ్వు! చేసే ఏర్పాట్లేవో శుభ్రంగా చెయ్యొద్దూ' ప్రెసిడెంటుగారు కరణాన్ని తిడుతున్నారు.

నేనేం చేసేదండి! ఇప్పుడికీ ఆ సీతాలు ముండకి కబురెట్టాను. ఎదవ ముం...దాత్! వచ్చి ఏస్తేనా? పోగొట్టుకుంది. దొంగ ముం..... కరణం చికాకు పడిపోయి అడ్డమైన తిట్లూ తిట్టేస్తున్నాడు.

ఆవేశం పట్టలేక గ్లాసులో మందంతా ఒక్కసారే గొంతులో వంపేసుకున్నాడు మునసబు.

డాక్టరు నాజూగ్గా చిటికెస్తూ నవుల్తున్నాడు. ప్రెసిడెంటుగారు కోడిమాంసం ముక్కలకోసం తడుముకుంటున్నారు.

మందయిపోవస్తోంది. అందరికీ ఒళ్ళు వేడెక్కి పోతోంది.

నిరాశతో నిండిపోయిన నిట్టూర్పులు—అందరి మనసుల్లోనూ ఒక్కటే కోరిక. వీర రసవెలు కావాలి ఆ క్షణంలో. పిల్లెవర రేపురేపే ఉండాలని పట్టుదలేం లేదు. మునసబ పేరుంటా 'ఎడ్జస్ట్' అయిపోగలరు డాక్టరుతో సహా అంతా.

బయట వాన జోరు హెచ్చింది. తలుపు తోసుకుని లోపలికి వచ్చింది రత్తాలు. ఒళ్ళంతా

తడిసిపోయింది. మోకాళ్ళదాకు ఉన్న ముతకచీర నుంచి నీళ్ళు కార్తున్నాయి. చలికి వణ్ణగా వణుకుతూంది. కరణం గారింటినుంచి కేరేజితో తెచ్చిన చేపల కూర టేబిల్‌మీద పెట్టి ఒక మూలగా నిల్చుంది.

నలుగురు మగాళ్ళు దిష్టిబొమ్మల్లా ఉండి పోయారు. ఎదురుగా గున్నమామిడిలాంటి రత్తాలు.

రత్తాలు కుందనపుబొమ్మలా ఉంటుంది. పెద్ద కాటుక్కళ్ళు, గుండ్రని భుజాలు, పైట పెద్ద రొమ్ముల్ని దాచలేక అవస్థపడుతూంది.

పైట భుజంమీదుగా రొమ్ముని బయటకు చూపిస్తూంది రత్తాలు. లైటు కాంతి రత్తాలు జుట్టుమీదనుంచి కారుతున్న నీటిబొట్లలోంచి మెరుస్తూ మెత్తగా—మందకొడిగా దూసుకు పోతూంది.

వర్షం, మెరుపు, చీకటి, మందు— నలుగురి కళ్ళల్లోనూ కోరికలు.

రత్తాలు కళ్ళల్లో కోరికల్లేవు. గుడిసె దగ్గర కుర్రనాయాళ్ళు ఏం చేస్తున్నారో ఆలోచిస్తూంది. కడదానికి మొన్నట్నుంచి జొరం ! ఇంకా తగ్గనేదు. గుంటలు అంబలి తాగినారో! నేదో!' ఒకటే ఆలోచనలు.

శిలరాయిలా నిల్చున్న రత్తాలు కళ్ళల్లో డాక్టరు అందాల్ని వెతుక్కుంటున్నాడు. మునసబు పెదాల్ని వివ్వరిస్తున్నాడు. నాయుడుగారు కన్నార్పటం లేదు. కరణం ఒళ్ళాయి పదాలు పాడుకుంటున్నాడు.

వర్ష—చలి—ఒళ్ళు వేడెక్కించే మందు. మందు కంటే, కోడికూరకంటే, కరణం ఇంట్నించొచ్చిన చేపలవేపుడు కూరకంటే రత్తాలు రుచిగా ఉంటుందా, ఉండదా?' ఆలోచనల్లో పడ్డాడు మునసబు.

రత్తాలు జాకెట్టు చిరుగులో రతీదేవిని చూస్తున్నారు ప్రెసిడెంటుగారు.

వర్షం పెరుగుతూంది. రత్తాలు అందం ఇంకా పెరుగుతూంది.

'వీనస్.' అప్రయత్నంగా అన్నాడు డాక్టర్. అంటే ఏమిటో మిగతావాళ్ళకు అర్థం కాలేదు.

'గుంట శానా బాగుంది గుటకలేశాడు కరణం.

'బాగోడమేటయ్యా ! దొర జాంపండునాగుంది' మత్తుగా మూలిగాడు మునసబు.

ప్రెసిడెంటుగారికి మాత్రం రత్తాలు తన కిష్టమైన 'గులాబ్ జాం'లా కనిపించింది.

అందరి కళ్ళలో కసి, కోర్కెలు, తపన. రత్తి వాళ్ళ మాటలు వింటూ భయంగా ద్వారంవైపు నడిచింది.

ప్రెసిడెంటుగారు మత్తుగా దాన్నే చూస్తున్నారు. మునసబు, డాక్టరు బిక్కమొహాలేసుకుని తమ కేదో దారి చూపెట్టమన్నట్టు కరణం మొహంలోకి చూశారు. కరణం అభయం ఇస్తున్నట్టు చూశాడు వాళ్ళవైపు.

'నా నొత్తాను బాబయ్యా !' చెప్పి ముందుకు నడవబోయింది రత్తాలు.

'రత్తీ ! ఆగవే!' పిల్చాడు కరణం.

బుగతగారి పిలుపు విని భయంగా వెనక్కి తిరిగి చూసింది రత్తాలు.

ప్రెసిడెంటుగారు లేచి ముందుకు కదిలారు. ఆయనకు వేటంటే చాలా ఇష్టం. అప్పుడప్పుడు అడవికి వెళ్ళి జింకల్ని వేటాడి, ఆ మాంసం తనతో పాటు మిత్రులందరికీ సమానంగా పంచిపెట్టడం ఆయన కలవాటే.

జింక బెదిరింది. వేటగాడు ముందుకి కదిలాడు.

జింక బెదురు కళ్ళతో చూస్తుంది. వేటగాడు వల విసిరాడు.

జింకలో ఒకడు తన 'గుంట'ని చూసుకున్నాడు. ఒకడు 'గులాబ్‌జాం'ని, మరొకడు 'దొర జాంపండు'ని చూసుకున్నారు. ఒకడు 'వీనస్'ని దర్శించాడు.

జింకమాత్రం మానవ భాషలో అరిచింది.

'మావా' దీనంగా హీనస్వరంతో కేక.

నింగీ నేలా ఏకం కాలేదు.

కడలి ఉప్పొంగలేదు.

* * * *

'మావా' అన్న పిలుపు అందేంత దగ్గర్లోలేడు నారాయణ. ప్రెసిడెంటు గారింటి పెరట్లో చింతచెట్టు కిందున్న గేదెల్ని పాకలో కట్టడంలో మునిగిపోయున్నాడు. వాటిని కట్టేసి కుడితి పెట్టడం కూడా పూర్తయ్యాక గడ్డివాము వామకుని పశువుల ప్రక్కనే చేరబడ్డాడు. తుండుగుడ్డతో తడిసిన ఒళ్ళంతా తుడుచుకున్నాడు.

'ఛీ! ఎదవ్వాన' ఒకసారి తిట్టుకుని, మళ్ళీ ముసుగు బిగించి అక్కడే మరింత ముడుచుక్కూచున్నాడు.

నారాయణ ప్రెసిడెంటుగారి జీతగాడు. వాడ్నందరూ వారిగాడనే పిలుస్తారు. ఉదయం లేచిందగ్గర్నుంచి పశువులతోటి ప్రెసిడెంటుగారి వంట పొలాల్లోను గడిపేస్తూంటాడు. పన్నెండుగా ఆరడుగులపైనే ఎత్తుంటాడు. వాడి శరీరం కండలు తిరిగి రాటుదేరి ఉంటుంది. తను కొలిచే రెండు బస్తాల గింజలతోనూ వాడంత ఒళ్ళెలా పెంచగలిగాడా అని అప్పుడప్పుడు ప్రెసిడెంటు గారు తెగ ఆశ్చర్యపోతుంటారు.

వారిగాడు నవ్వగా చూసినవాళ్ళు అరుదు. వాడి కళ్ళు ఎప్పుడూ విషాదంగానే ఉంటాయి. వాడిలో జడత్వం మూర్తీభవించి ఉంటుంది. వాడి ఆరడుగుల పొడవుని, వాడి నవ్వులేని సీరియస్ ముఖాన్ని చూసి వాణ్ణెవరూ అమితాబ్ బచ్చన్‌తో పోల్చరు. వాడి పెళ్ళాం రత్తాలుకి కూడా వారిగా డెప్పుడూ అలా కన్పళ్ళేదు.

ఆ వూరి మొత్తంమీద రెండు అందమైన కళ్ళకిమాత్రం వారిగాడు గ్రీక్ స్టాచ్యూలా, హిందీ హీరోలా కనబడతాడు. వాడి వల్లని నలుపురంగు కూడా నాణ్యంగానే కనబడుతుంది దా కళ్ళకి. ఆ కళ్ళు పట్నంలో చదువు పూర్తిచేసి పల్లెకొచ్చాయి. ఆ కళ్ళున్న తనువు పేరు రాణి. వయసు తెచ్చిన పొంకంతో నిగనిగలాడుతూ ఉంటుంది. ప్రెసిడెంటుగారి ఏకైక సంతానం కాబట్టి ఆ వూళ్ళో అంతా చిన్నదొరసానమ్మా అనే పిలుస్తారు.

చిన్నదొరసానమ్మకి మహా బోర్‌గా ఉంది. ఉదయంనుంచి వర్షం. దానికితోడు కరెంటు కూడా అప్పుడే పోయింది.

'ఛఛ...' విసుక్కుంటూ పెరట్లోకి వచ్చింది. తల్లి లోపల ఎక్కడో గాఢనిద్రలో మునిగి పోయింది. పెరట్లో చీకటి.

జల్లు జల్లుగా వర్షం.

ఎదురుగా పశువుల పాకలో వారిగాడు. హరికేన్ లాంతరు మసక వెలుగులో గడ్డివాము వామకుని నిర్లిప్తంగా చుట్ట కాల్చుకుంటున్నాడు.

చిన్నదొరసానికి ఒక్క క్షణం మనసు పులకించింది. తను చదివిన పుస్తకాలు, నరాలు వేడెక్కించే సాహిత్యం, పట్నం నాటకాలు, బోల్డు సినిమాలు, క్లబ్బులు, రొమాంటిక్ హీరోలా పైనా వుత్సాహంతో వారిగాడు. వయసు వేడి. కోరికల వాడి.

పాలపొంగులాంటి వయసు. పొంగిపొర్లే సెగ లతో, తన్నుకొచ్చే కోరికతో ముద్దుగా పెరిగిన శరీరం. కోరికల జ్వాల.

పడిపడిగా నాపలో తడుస్తూ పశువుల పాకలోకి నడిచింది చిన్నదొరసాని.

వారిగాడు చుట్ట తప్పుకున్న వూపి లేచి నిలబడ్డాడు. చిన్నదొరసానమ్మ చేతులు వాడి మెడను తాకుతున్నాయి. వారిగాడికి భయం వేసింది.

వర్షం పెరుగుతూంది.

'అమ్మాయిగోరూ!' భయంగా అన్నాడు వారిగాడు.

'ఏంరా!' కొంటెగా చూసింది చిన్నదొరసానమ్మ.

వారిగాడి జుట్టుమీంచి వస్తున్న ఆకారం వాడు చిన్నదొరసానమ్మని బాధపెట్టడం లేదు. వాడి భుజాలు పట్టుకుని తన రొమ్ముకేసి హత్తుకుంది. వారిగాడిలో జడత్వం ఒళ్ళు విరుచుకుని ఎక్కడికో పారిపోయింది.

వాడు తానే సంకెళ్ళలో ఉన్నాడు.

వాడు తినే గోడు కారంలో కూడా కారం ఉంది.

వర్షం కొంచెం కొంచెంగా తగ్గుతూంది. చిన్నదొరసానమ్మ తియ్య తియ్యగా నవ్వుతూంది.

అప్పుడే ప్రవేశించిన ప్రెసిడెంటుగారి ఎర్ర చిర్రలాంటి కళ్ళుమాత్రం భగభగ మండాయి.

'వారిగా!' ప్రెసిడెంటుగారి అరుపు.

ఎక్కడో ఉరుము ఉరిమింది.

అప్పుడే పిడుగు పడింది.

● ● ● ●

ఆ తెల్లవారు జామున గాలి వానలు ఉన్న చింతతోపుల్లో పడుబడ్డ శవంలో రత్తాలు శవం తేలింది.

● ● ●

రచ్చబండ దగ్గర పంచాయితీలో వారిగాడికి ప్రెసిడెంటుగారింట్లో దొంగతనం చేసినందుకు నాలు కరణంగారు, మునసబుగారు, ప్రెసిడెంటు గారు కలిసి వాడికి ఒక వంద కొరడా దెబ్బలు శిక్షగా తీర్పు చెప్పారు.

ఆ మాత్రం కొరడా దెబ్బలకే తట్టుకోలేని సవనా కొడుకు వారిగాడు మాత్రం పీఛయ్యా దెబ్బ తినగానే ప్రాణం వదిలేశాడు.

వారిగాడికి, రత్తాలుకి పుట్టిన పిల్లలుమాత్రం ఆ తర్వాత ఆ వూళ్ళోనే పొయినా వారాలబ్బా అడుక్కోవటం ప్రారంభించారు. *